**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 180 | volume::1, Issue:180 | బుధవారం 28 జనవరి 2026 | పేజీలు : 8 | వెల : 3.00


## ఇండియా ఈయూ మధ్య చారిత్రక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



**న్యూఢిల్లీ:** ఇండియా యూరోపియన్ యూనియన్ మధ్య భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీనిని చారిత్రక ఒప్పందంగా అభివర్ణించిన ప్రధాని నరేంద్ర మోదీ, ఇది 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' అని వ్యాఖ్యానించారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన ఉమ్మడి మీడియా సమావేశంలో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ దర్ లేయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు అంటోనియో కోస్టా తో కలిసి ప్రధాని ఈ ప్రకటన చేశారు. ఈ ఒప్పందం సోమవారమే కుదిరిందని ప్రధాని తెలిపారు. ఇండియా ఈయూ మధ్య కుదిరిన తాజా ఒప్పందం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని మోదీ అన్నారు. ఇది భారత్, యూరప్ ప్రజలకు అద్భుత అవకాశాలను కల్పిస్తుందని, ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలనపై ఉన్న పరస్పర నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచ స్థూల దేశీయోత్పత్తిలో ఇండియా ఈయూ వాణిజ్య భాగస్వామ్య వాటా సుమారు 25 శాతం ఉందని ప్రధాని గుర్తుచేశారు. 1962 నుంచి ఇండియా ఈయూ మధ్య వాణిజ్య సంబంధాలు కొనసాగుతుండగా, 2004 నుంచి అవి వ్యూహాత్మక భాగస్వామ్యంగా మారాయని తెలిపారు. గత రెండు దశాబ్దాల్లో ఎదురైన అనేక అవరోధాలకు తాజా ఒప్పందం చెక్ పెట్టబోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ట్రంప్ టారిఫ్‌లు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం వంటి అంశాలతో అంతర్జాతీయ మార్కెట్లు గందరగోళంలో ఉన్న ఈ సమయంలో ఇండియా ఈయూ ఒప్పందం ప్రపంచ వాణిజ్యానికి సానుకూల సంకేతంగా మారనుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఇండియాకు యూరోపియన్ యూనియన్ అతిపెద్ద వ్యాపార భాగస్వామిగా ఉంది. 2024 25 ఆర్థిక సంవత్సరంలో ఇండియా ఈయూ మధ్య సుమారు 136 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన వ్యాపారం జరిగింది. భారత తయారీ, క్లీన్ ఎనర్జీ, డిజిటల్ రంగాల్లో ఈయూ కంపెనీలు కీలక పాత్ర పోషిస్తుండగా, భారత ఐటీ, ఫార్మా సంస్థలు యూరప్‌లో విస్తృతంగా సేవలందిస్తున్నాయి.

## గంజాయి ముఠాలకు ప్రభుత్వంపై భయం లేదు కవిత



**హైదరాబాద్:** నిజామాబాద్‌లో గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆ తరువాత మీడియాతో మాట్లాడిన కవిత మాట్లాడుతూ, ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్‌ను చంపే స్థాయికి గంజాయి ముఠాలు వెళ్లాయంటే ప్రభుత్వంపై వారికి ఏ మాత్రం భయం లేదని స్పష్టమవుతోందని తీవ్రంగా విమర్శించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ, ప్రస్తుతం గ్రామాల్లో కూడా స్వేచ్ఛగా గంజాయి, మత్తు పదార్థాలు లభిస్తున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు.పాఠశాలల వరకు గంజాయి, డ్రగ్స్ చొరబడటం అత్యంత ప్రమాదకరమని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులను మత్తుకు బానిసలుగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీని ప్రభావం సమాజం మొత్తం మీద పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల కారణంగా మహిళలే ఎక్కువగా బాధితులుగా మారుతున్న పరిస్థితి ఉందని చెప్పారు.గృహహింస ఘటనలు పెరగడానికి కూడా గంజాయి, డ్రగ్స్ ప్రధాన కారణమవుతున్నాయని కవిత పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మత్తు వదిలి గంజాయి, డ్రగ్స్ మాఫియాపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎక్సైజ్, అటవీ శాఖ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణలో గన్ ఫైరింగ్ నేర్పుతున్నప్పటికీ ఆయుధాలు ఇవ్వకపోవడం అన్యాయమని, సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటే గంజాయి, డ్రగ్స్ మాఫియాకు కొంతైనా భయం ఏర్పడుతుందని స్పష్టం చేశారు.

## భారత్‌లో రీజినల్ విమాన వ్యవస్థకు కొత్త ఊతం




**న్యూఢిల్లీ:** భారత్‌లో ప్రాంతీయ విమాన రవాణా వ్యవస్థ అభివృద్ధికి కీలకమైన అడుగు పడింది. ఎంబ్రేర్ సంస్థ, అదానీ గ్రూప్ మధ్య కుదిరిన కీలక అవగాహన ఒప్పంద కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కింజరపు అధ్యక్షత వహించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ఒక చారిత్రక మైలురాయిగా అభివర్ణించారు. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా భారత్‌లో రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ విమానాల ఎకోసిస్టమ్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉడాన్ దార్శనికతకు అనుగుణంగా ఈ సహకారం ముందుకు సాగుతుందని చెప్పారు. ప్రాంతీయ వైమానిక కనెక్టివిటీ కోసం ఎండ్-టు-ఎండ్ స్వదేశీ పరిష్కారాల నిర్మాణంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. దేశీయ భాగాల తయారీ, మరమ్మతు నిర్వహణ సేవల భాగస్వామ్యాల ద్వారా మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ సహకారం వల్ల భారత పరిశ్రమలకు కొత్త అవకాశాలు, ఉపాధి కల్పన, సాంకేతిక నైపుణ్యాల పెంపు సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. గ్లోబల్ ఏవియేషన్ సరఫరా గొలుసులో భారత్ పాత్రను మరింత శక్తివంతం చేయడమే ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశమని రామ్ మోహన్ నాయుడు తెలిపారు. దేశీయంగా విమాన పరిశ్రమను బలోపేతం చేస్తూ, అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను కీలక కేంద్రంగా నిలపడం దిశగా ఇది మరో కీలక ముందడుగుగా ఆయన వ్యాఖ్యానించారు.

## పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య

### నా చిరకాల లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ:** పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందాలన్న తన చిరకాల కల నల్గొండ జిల్లా బొట్టుగూడలో నెరవేరిందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ నిధులతో 2500 గజాల స్థలంలో సకల ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.ఈ పాఠశాల ప్రభుత్వ పాఠశాల అన్న భావనను మార్చేలా, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా కాక వాటిని మించిన హంగులతో రూపుదిద్దుకుందని మంత్రి తెలిపారు. మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా పిల్లల సృజనాత్మకతను వెలికితీసే విధంగా విద్యా విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.వాల్డార్ఫ్ విద్యా విధానం, డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రతి గదిలో వాతావరణ నియంత్రణ సౌకర్యం, స్టెమ్ విద్య వంటి ఆధునిక ఏర్పాట్లతో ఈ పాఠశాల ప్రత్యేకతను చాటుతోందని మంత్రి పేర్కొన్నారు. అనుభవాత్మక విద్య ద్వారా భావి శాస్త్రవేత్తలు, పరిపాలనా సేవల అధికారులు, పోలీస్ సేవల అధికారులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే స్థాయికి చేరేలా ఎల్లప్పుడూ అండగా ఉంటామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదన్న దృక్పథంతో భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన వంతు కృషి కొనసాగిస్తానని మంత్రి వెల్లడించారు.

## జమ్ముకశ్మీర్‌లో భారీ మంచు వర్షం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో భారీగా మంచు కురుస్తోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాలు మంచు దుప్పటితో కప్పబడటంతో సాధారణ జీవనం అస్తవ్యస్తమైంది. నిరంతరంగా కురుస్తున్న మంచు కారణంగా రవాణా, విమాన సేవలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి.ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే మొత్తం 50 విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకటించింది. శ్రీనగర్‌కు రావాల్సిన 25 విమానాలు, అక్కడి నుంచి వెళ్లాల్సిన మరో 25 విమానాలను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. శ్రీనగర్ విమానాశ్రయంలో వాతావరణం తీవ్రంగా ప్రతికూలంగా ఉందని, ఎడతెరపి లేకుండా మంచు కురుస్తుండటంతో భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏఏఐ స్పష్టం చేసింది. రద్దైన విమానాల నేపథ్యంలో ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం తమ తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించింది. విమానాల రద్దుతో వారాంతపు సెలవులను ఆస్వాదించేందుకు జమ్ముకశ్మీర్‌కు వచ్చిన పలువురు పర్యాటకులు అక్కడే చిక్కుకుపోయారు. వాతావరణం సాధారణ స్థితికి వచ్చే వరకు మరిన్ని విమాన రద్దులు జరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## సిగరెట్ లైటర్ గొడవలో స్నేహితుడి హత్య



**కర్ణాటక:** కర్ణాటకలోని కమ్మసంద్ర గ్రామంలో సిగరెట్ లైటర్ విషయంలో మొదలైన గొడవ ప్రాణాంతకంగా మారింది. మద్యం మత్తులో స్నేహితుడిని కారుతో ఢీకొట్టి హతమార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు కారు డ్యాష్‌బోర్డు కెమెరాలో రికార్డయ్యాయి. వివరాల ప్రకారం, కమ్మసంద్రలో జరిగిన క్రికెట్ పోటీలకు స్నేహితులు ప్రశాంత్ (35), రోషన్ హాజరయ్యారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇద్దరూ ఒక చోట మద్యం సేవిస్తుండగా సిగరెట్ లైటర్ విషయంలో మాటల తూటాలు పేలాయి. గొడవ ముదరడంతో బీర్ బాటిళ్లతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో రోషన్ హెగ్డే నాలుకకు తీవ్ర గాయం అయ్యింది. అనంతరం రోషన్ తన కారులో అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించగా, ప్రశాంత్ కారు డోరు పట్టుకొని అడ్డగించేందుకు యత్నించాడు. ఈ క్రమంలో రోషన్ కారును వేగంగా ముందుకు నడిపి ప్రశాంత్‌ను ఈడ్చుకెళ్లాడు. కొద్ది దూరం వెళ్లాక కారు చెట్టుకు ఢీకొనడంతో ప్రశాంత్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన ప్రశాంత్‌ను ఆసుపత్రికి తరలిస్తుండగా ఆయన మృతి చెందారు. మరోవైపు నాలుక తెగిపోవడంతో సహా గాయాల పాలైన రోషన్ ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పోలీసుల అదుపులో ఉన్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరణ



**గజ్వేల్ జనవరి 27 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లైన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య చేతుల మీదుగా త్వరలో నిర్వహించే గంప నాగేశ్వరరావు మోటివేషన్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా యువతి యువకులు వారి భవిష్యత్తు బంగారుమయం చేసుకోవాలని ఒక ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో ఈనెల 29,30 తేదీలలో ఉదయం 9 – 30 నుండి సాయంత్రం 4– 30 వరకు ప్రముఖ మోటివేషన్ స్పీకర్ లయన్ గంప నాగేశ్వరరావు తో పాటు పలువురు వక్తలు మోటివేషన్ క్లాస్ నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు హాజరుకావాలని, ఇప్పటికే వివిధ కళాశాలల యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందని, విద్యార్థులతో పాటు ఉద్యోగస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని, ఒక్క మీటింగ్ మీ జీవితాన్ని మారుస్తుందని ఈ అవకాశాన్ని గజ్వేల్ పరిసర ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, పరమేశ్వర చారి,నేతి శ్రీనివాస్ ,రామ్ పనిధర్ రావు, గుడాల రాధాకృష్ణ,మల్లేశం గౌడ్, డాక్టర్ కుమారస్వామి, దొంతుల సత్యనారాయణ,లక్ష్మణ్, సురేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి పాలన ప్రజాపాలన కాదు పగ, ప్రతీకార పాలన

**–మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు...**

**మధిర, జనవరి27( మన వార్త)**మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని లింగాల కమల్ రాజు తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన కాకుండా పూర్తిగా పగ ప్రతీకార పాలనగా మారింది అన్నారు.కేసీఆర్ కుటుంబాన్ని కమిషన్లు,సిట్‌ల పేరుతో పోలీసులను అడ్డం పెట్టుకుని వేధించడమే ఈ ప్రభుత్వ ప్రధాన అజెండాగా మారింది అని ఎన్నడూ ప్రభుత్వంలో లేని సంతోష్ కుమార్‌పై ఫోన్ ట్యాపింగ్ కేసు పేరిట సిట్ నోటీసులు జారీ చేయడం పూర్తిగా కక్ష సాధింపు చర్యే ఈ చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.సింగరేణి బొగ్గు స్కామ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఆయన బంధువులు పీకల్లోతు కూరుకుపోయిన విషయాలు వెలుగులోకి రావడంతో,ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ సిట్ నోటీసుల పేరిట టీవీ సీరియల్ లాంటి డ్రామాను నడుపుతున్నారు అని మండిపడ్డారు.కక్ష సాధింపు రాజకీయాలు చేసే రేవంత్ రెడ్డికి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.



## దివ్యాంగుల ట్రైసైకిల్ ను పంపిణీ

**–రెండేళ్లలో ప్రజా ప్రభుత్వంలో దివ్యాంగులకు 100 కోట్లు ఖర్చు....**

**–ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క .....**

**మధిర, జనవరి27( మన వార్త):** ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే దివ్యాంగుల సంక్షేమానికి రూ.100 కోట్లను ఖర్చు చేసినట్లు తెలిపారు.చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు ఐప్యాడ్లు, కంప్యూటర్లు, ట్యాబ్‌లు అందిస్తూ వారి విద్యాభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఈ ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని విధాలా చూసుకుంటామని హామీ ఇచ్చారు. వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వం ద్వారా అందుతాయన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దివ్యాంగుల గురించి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించేలా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.సమాజంలోని ఇతరుల కంటే దివ్యాంగులకు మరింత ఆసరా, అవకాశాలు అందించాలని, అంగవైకల్యం అనే భావనతో బాధపడకుండా వారికి ప్రోత్సాహం ఇచ్చి ముందుకు తెసుకెళ్లాలని ప్రభుత్వం ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.




## యాపర్ల పాఠశాల అభివృద్ధికి యాదవ సంఘం ఆర్థిక సాయం



**పెబ్బేరు.జనవరి 27 ( మన వార్త (ప్రతినిధి)**పాఠశాల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు బొల్లుహుస్సేన్ అన్నారు. పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం స్థానిక శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు 10 వేలు.విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు.మరియు గ్రామస్తులు విద్యార్థులు యాదవ సంఘం సభ్యులను అభినందించారు

## ప్రజా బాట కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు



**పెబ్బేరు.జనవరి 27 ( మన వార్త (ప్రతినిధి)**పెబ్బేరు మండలంలో శాఖాపూర్.వై గ్రామంలో.జిల్లా విద్యుత్ శాఖ అధికారులు గ్రామ సర్పంచ్ కెఎన్ నికిత అభ్యర్ధన మేరకు ఈరోజు గ్రామంలో రాజు తిరుపతి రావు. AD శివ శంకర్ రెడ్డి.AE కిరణ్ కుమార్ రెడ్డి.లైన్ మన్ కృష్ణయ్య (కిట్టు) స్పాట్ బిల్లర్ చిలుక అంజి గ్రామంలో ప్రతి వాడ తిరిగి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని త్వరలో పరిష్కరిస్తామని వారు తెలిపారు ఎన్నికల ప్రచారంలో ప్రజలు లో వోల్టేజి.సమస్య ఉందని తెలిపారు ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు నిఖిత మరియు గోవింద్ నాయుడు మరియు వార్డు మెంబర్స్ శాఖాపూర్ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారు కార్యక్రమం లో కావాలి గోవింద్ నాయుడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు ఉపసర్పంచ్ పెండెం తిరుపతి వార్డు మెంబర్స్ శివ శంకర్ బాలరాం.రామకృష్ణ.కడుకుంట్ల నాగేశ్వరి.సందశశికల.కటికే భారతి మరియు కడుకుంట్ల శ్రావణ్. సంద చెన్నకేశవులు.మోహన్ నర్సింహా.తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక సిపిఐ ని గెలిపించండి

**–జిల్లాలో రిజర్వాయర్లలో నా నీటిని జిల్లా రైతాంగానికి విడుదల చేయాలి....**

**–మంద పవన్ సిపిఐ జిల్లా కార్యదర్శి, సిద్దిపేట...**

**గజ్వేల్ జనవరి 27 మన వార్త ప్రతినిధి** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు అయినటువంటి సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,జిల్లాలో బలమున్న చోట్ల సిపిఐ పార్టీ అభ్యర్థులను బరిలో ఉంటామని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు.. మంగళవారం రోజున గజ్వేల్ పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు..ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో బరిలో ఉంచుతున్నామని,ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడే,ప్రశ్నించే గొంతుకలు అయిన సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు..ప్రజలలో నిరంతరం తిరుగుతూ, ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా సీపీఐ పనిచేస్తుందని అన్నారు..అదేవిధంగా రోజుకు రోజుకు పట్టణ ప్రాంతాల్లో బీజేపీ పార్టీ బలపడడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని మతతత్వ శక్తులను ఓడగొట్టాలంటే కాంగ్రెస్, సీపీఐ పార్టీ ఎన్నికల్లో కలిసి పనిచేస్తామన్నారు..జిల్లా లోని మున్సిపాలిటీ ల అభివృద్ధి కోసం సీపీఐ పార్టీగా నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు..సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు అడుగు అంటి పోవడం వల్ల బావులలో నీళ్లు లేక జిల్లా లోని రైతులు ఇబ్బందులు పడుతున్నారని,పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని,జిల్లా లో ఉన్న మల్లన్నసాగర్,రంగనాయక సాగర్ ప్రాజెక్టు లో నిలువ ఉన్న నీటిని రైతాంగానికి నీటిని అందించాలని,రైతుల బాధలను ప్రభుత్వం తీర్చాలని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సిద్దిపేట్ జిల్లా సిపిఐ పార్టీకార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి శివలింగ కృష్ణ జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశంమండల సహాయ కార్యదర్శి కొండకింది పోచయ్య పార్టీ నాయకులు కొండి రాజంచింత శీను రామచంద్రం సార్ స్వర్గం రాములు నాయకులు కొండి రాజ్యం పోతుల శంకరయ్య రుద్రారం బిక్షపతి శివలింగ నారాయణ రుద్రారం కనకయ్య తదితరులు పాల్గొన్నారు




## ఉపాధి హామీ పథకం ముద్దు, వీబి జీ రాం జీ చట్టం వద్దు...



**చిన్న శంకరంపేట జనవరి 27 ( మన వార్త (ప్రతినిధి)** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన నిర్వహించే నిరసన కార్యక్రమ పత్రికను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ చిన్న శంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో దేశంలో ఉన్న వలస కూలీల కోసం వీధిన పడ్డ కుటుంబాలను దారికి చేర్చాలని ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం తేవడం జరిగిందని తెలిపారు. మన్మోహన్ సింగ్ నాయకత్వంలో యూపీఏ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేర నెలకొల్పడం జరిగిందని దీంతో ఎన్నో పేద కుటుంబాలు బాగుపడ్డాయని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేదోళ్లకు ఒక జీవనాధారం అయిందని ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించి వి బి జి,రామ్ జి, చట్టాన్ని తీసుకువచ్చి వక్రభాషలు చెప్పడం జరుగుతుందని అన్నారు వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేయాలని ఉపాధి హామీ పథకం ముద్దు విబిజి రాంజీ చట్టం వద్దు అంటూ ఈనెల 28వ తేదీన కొరివిపల్లిలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదోళ్ల కడుపు కొట్టే పథకాలను బిజెపి ప్రభుత్వం తీసుకువస్తే బిజెపిని పాతర పట్టే రోజులు దగ్గర వచ్చాయని ఆయన తెలిపారు ఈనెల 28వ తేదీన చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామంలో నిర్వహించే నిరసన కార్యక్రమానికి పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఏ సి సి జనరల్ సెక్రెటరీ తో పాటు మంత్రులు దామోదర్ రాజనర్సింహ వివేక్ వెంకటస్వామి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు సాన సత్యనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మాందాపూర్ తాండ సర్పంచ్ అశోక్ నాయక్, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, జంగారాయి మాజీ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యాదవరావు, మనోజ్ కుమార్, ఉదయ్ కుమార్, ఆకుల నవీన్, తిగుళ్ల బిక్షపతి, రాజ్ కుమార్ గౌడ్, యాదగిరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణం...

**–మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి...**

**రామాయంపేట జనవరి 27. ( మన వార్త (ప్రతినిధి)** రామాయంపేట పట్టణంలో మల్లన్న గుట్ట వద్ద మల్లన్న స్వామి జాతర మరియు ఎల్లమ్మ తల్లి కళ్యాణం యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠరెడ్డి తిరుపతి రెడ్డి, లతో కలిసి ఎల్లమ్మ తల్లి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్లన్న స్వామి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.రామాయంపేట ప్రజలపై మల్లన్న స్వామి,ఎల్లమ్మ తల్లి దయ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. వర్షాలు బాగా పడి రైతులు కూడా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మల్లన్న స్వామి ఆలయానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఘనంగా మల్లన్న స్వామి జాతర,ఎల్లమ్మ తల్లి కళ్యాణం నిర్వహిస్తున్న యాదవ సంఘం నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ పుట్టి విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ ప్రభావతి, నాయకులు పుట్టి. యాదగిరి, కృష్ణ గౌడ్, నర్సారెడ్డి, రామాయంపేట పట్టణ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమమే లక్ష్యం సిఎస్ఆర్ సమ్మిట్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐ.ఏ.ఎస్.




**భద్రాచలం, జనవరి 27. ( మన వార్త (ప్రతినిధి).**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనుల అభివృద్ధిలో సిఎస్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన సిఎస్ఆర్ సమ్మిట్‌లో ఐటిడిఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్టతో కలిసి ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల సమస్యలను కార్పొరేట్ సంస్థల సహకారంతో పరిష్కరించవచ్చని సూచించారు. అంగనవాడీలు, పాఠశాలలు, పీహెచ్సీల అభివృద్ధి, రైతులకు వ్యవసాయ అవగాహన, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, పోషకాహార కార్యక్రమాలపై దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం పీవో బి. రాహుల్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, విద్యాభివృద్ధి కోసం ఐటిడిఏ అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. గిరిజన మ్యూజియం, విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం పుస్తకాలు, ల్యాప్‌టాప్‌ల పంపిణీ, మహిళలకు ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో ఇన్ఫోసిస్, సింగరేణి, సిస్కో తదితర కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొని గిరిజన అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. గిరిజన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడు ఎల్ఐసి ఏజెంట్ కుటుంబానికి 30వేల ఆర్థిక సాయం...



**పెబ్బేరు. జనవరి27 (మన వార్త ప్రతినిధి)**వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లో సీనియర్ ఏజెంటుగా పనిచేస్తున్న సుభాన్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లియాపి సంఘం నాయకులు వనపర్తి పట్టణ కేంద్రంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వనపర్తి బ్రాంచ్ లియాఫీ యూనియన్ తరపున 5వేల రూపాయలు మరియు హైదరాబాద్ డివిజన్ లియాఫీ తరపున ఏజెంట్ మిత్రుల సహకారంతో 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వనపర్తి బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్లకు ఎలాంటి ఆపద వచ్చిన ఎల్లవేళలా లియాఫి యూనియన్ అండగా ఉంటుందని లియాఫి సంఘం అధ్యక్షుడు కృష్ణ,లియాఫి సంఘం కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి ఆర్ జే. ప్రభాకర్,గౌరవ అధ్యక్షులు ఇందిరామన్యం,శ్రీనివాస్ గౌడ్, నాగరాజు,సూర్య నాయక్, రమేష్ శేఖర్ రావు,సుదర్శన్, వెంకట్రామి రెడ్డి,బాలిశ్వర్ రెడ్డి నక్క కృష్ణయ్య, ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

## 5 రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయాలి: కొత్తగూడెంలో బ్యాంకు ఉద్యోగుల భారీ ర్యాలీ




**కొత్తగూడెం, జనవరి 27.(మన వార్త ప్రతినిధి ).**5 రోజుల బ్యాంకింగ్ విధానాన్ని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సూపర్ బజార్ ప్రాంతంలో గురువారం బ్యాంకు ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి కె. శ్రీకాంత్ (ప్రాంతీయ కార్యదర్శి, ఎస్బీఐ ఆఫీసర్స్ అసోసియేషన్), భవానీ శంకర్ (కార్యదర్శి, ఎస్బీఐ యూనియన్), ఈ. శాంతి (ఆర్గనైజింగ్ సెక్రటరీ), వి. కృష్ణారావు (కార్యదర్శి, డీసీసీబీ), శ్రీకాంత్ (కార్యదర్శి, యూనియన్ బ్యాంక్ కొత్తగూడెం) తదితరులు మాట్లాడారు. బ్యాంకు ఉద్యోగులపై రోజురోజుకూ పెరుగుతున్న పని భారం తీవ్ర ఒత్తిడికి దారి తీస్తోందని, దీనివల్ల ఉద్యోగుల పని వ్యక్తిగత జీవన సమతుల్యత దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో 5 రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ విధానం అమలుతో ఉద్యోగుల పనితీరు మెరుగుపడటమే కాకుండా, ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించగలమని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను అమలు చేయాలని కోరారు.

## మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ



**–జిల్లా కలెక్టర్ కె. హైమావతి..**

**సిద్దిపేట జిల్లా, జనవరి 27, మన వార్త ప్రతినిధి**జిల్లా కేంద్రంలోని పాత ఎల్లెంకి ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ బాలుర గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. వంట గది డైనింగ్ హాల్ గదులుమురికిగా ఉన్నందునసిబ్బందిపైఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం డిటర్జెంట్ తో కడిగాకే వంట చెయ్యాలని డైనింగ్ హాల్ లో విద్యార్థులకు భోజనం పెట్టాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. మళ్ళీ ఒక గంటలో వస్తానని మొత్తం శుభ్రం చెయ్యాలని పారిశుధ్య సిబ్బందిని హెచ్చరించారు. గంట తర్వాత మళ్ళీ గురుకుల పాఠశాలలో పారిశుధ్య సిబ్బంది పనిని పర్యవేక్షించారు. వంట గది, డైనింగ్ హాల్ కడిగినాక ఎంత శుభ్రం గా ఉందని రోజు ఇలాగే చెయ్యాలనిమళ్ళీపర్యవేక్షణకువచ్చినపుడుఅపరిశుభ్రంగా ఉంటేకఠినచర్యలుతప్పవనిహెచ్చరించారు. ఉదయం ఇడ్లీపెట్టమనిమధ్యహ్నంఅన్నం,చిక్కుడుకాయ, గుడ్డు, సాంబారు చేస్తున్నట్లు వంట సిబ్బంది తెలపగా విద్యార్థులకు రుచికరంగా వండాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో మెటీరియల్ ను తనికి చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం రోజు ఆహార పదార్థాలను అందించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులకు కామన్ డైట్ మెనూ పాటించడం తో పాటు మంచివిద్యాబుద్ధులునేర్పించాలనిప్రిన్సిపల్ఉపాధ్యాయులనుఆదేశించారు.

# ఉత్తమ సేవకు ప్రతిభ పునస్కారం



**బెజ్జంకి, జనవరి 27(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారంసిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల,గాగిల్లాపూర్,తిమ్మాయిపల్లి గ్రామాల గ్రామ పాలనాధికారి డి.శ్రీనివాస్ లు ఉత్తమ సేవలు అందించినందుకు సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో సిద్దిపేట కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ ఒకరికి ఒకరోజు, మరొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష



**గజ్వేల్ జనవరి 27 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 05 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా లిఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 03 గురికి 30,000/- రూపాయల జరిమానా, మరో ఇద్దరికి జైలు శిక్ష విధించారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (05) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 25,000 ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. యం. మురళి గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు



**సిద్దిపేట జిల్లా, జనవరి 27, మన వార్త ప్రతినిధి** జిల్లా కేంద్రంలోని వేములవాడ కామన్ పక్కన గల ప్రభుత్వ నూతనొన్నత పాఠశాలలో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు అన్నం,సొరకాయటమాటా,సాంబారులనుతనికిచేశారు. విద్యార్థులకు సరిపోయేంత అన్నం, కూర, సాంబారు పెట్టాలనివంటసిబ్బందినిఆదేశించారు. కూరగాయలు దొరకట్లేదని ఇతరత్ర కారణాల వల్ల మెనూలో పాటించకుండా ఇష్టానుసారంగా పెడితే వంట సిబ్బందిని మార్చాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. కడుపునిండా అన్నం కూరలు అన్ని బాగా తినాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మరల అన్నం, కూరలను వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలి వంట సిబ్బందిని ఆదేశించారు. భోజనం చేస్తున్నపుడు విద్యార్థులు లేవకూడదని తెలిపారు.

# అంబాల రాజమౌళి మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సంతాపం

**–స్వర్గీయ అంబాల రాజమౌళి కుటుంబానికి ఎల్కతుర్తి కాంగ్రెస్ నాయకుల ప్రగాఢ సంతాపం...**

**ఎల్కతుర్తి, జనవరి 27 మన వార్త ప్రతినిధి**ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన స్వర్గీయ అంబాల రాజమౌళి కుటుంబాన్ని



పరామర్శిస్తూ ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, అంబాల రాజమౌళి గారు సామాజిక సేవలో, ప్రజల మేలు కోసం అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా అందరి మన్ననలు పొందారని తెలిపారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా గ్రామానికి, సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకసంతప్తులైన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## డివిజన్ 133 అభివృద్ధిపై జీహెచ్ఎంసీ కమిషనర్‌తో కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ సమావేశం



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 27 మన వార్త :**మచ్చ బొల్లారం జీహెచ్ఎంసీ డివిజన్ 133లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్ తో డివిజన్ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పార్కుల అభివృద్ధి, సమాధి స్థలాల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం, జిమ్ సౌకర్యాల ఏర్పాటు, తదితర కీలక పౌర సమస్యలపై విస్తృతంగా చర్చించారు. డివిజన్ సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన సహాయ సహకారాలను వీలైనంత త్వరగా అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. మల్కాజ్‌గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, ఐఏఎస్ ని కూడా కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ కలిసి, డివిజన్ 133కు సంబంధించిన పౌర సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించారు. తదుపరి బ్లూ బర్డ్స్ కాలనీ ప్రతినిధులు కార్పొరేటర్‌ను కలిసి తమ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయని, ప్రక్రియ పూర్తయ్యేలా పూర్తి స్థాయిలో కృషి చేసి, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని వారికి భరోసా ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ సమావేశంలో బ్లూ బర్డ్స్ కాలనీ అధ్యక్షుడు అక్షయ్ కుమార్ ఆచార్య, బిందు సింగ్, శ్రీనివాస్ సింగ్, దయాకర్ రెడ్డి, బాల సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఆర్ఎస్ రేణుక, ప్రసన్న, భావాని, స్వాతి తదితరులు పాల్గొన్నారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ తెలిపారు.

# బాలోత్సవ్ జిల్లా స్థాయి పోటీల కార్యక్రమం



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మన వార్త ప్రతినిధి): 28-01-2026:**బాలోత్సవ్ జిల్లా స్థాయి పోటీలలో భాగంగా నిర్వహించిన కథ కవిత కార్యశాలలో సెంట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థిని జి. నవ్య శ్రీ తన కవిత్వ ప్రతిభతో "ఉత్తమ కవిత" బహుమతిని అందుకుంది. అలాగే ఎం. ఉష, టి. ఖ్యాతి శ్రీ, కే. దేవి ప్రసన్న, వి. లలిత మెర్సీ, ఎస్.కె. అతిబతపస్సు లు కన్సోలేషన్ బహుమతులు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బాలస్వామి విజేత విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి బీజేపీ నేతల నివాళి



**ఎల్కతుర్తి జనవరి 27 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు మాజీ గ్రామ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ మరియు మాజీ గ్రామ సర్పంచ్ సోలంకి రాజేశ్వర్ రావు గత కొన్ని నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆకలంగా మరణించడం పట్ల బీజేపీ నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ బీజేపీ రాష్ట్ర బీసీ మోర్చా కార్యదర్శి ఎర్రగోల్ల శ్రీనివాస్ మండల బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి మరియు ప్రజాసేవలో రాజేశ్వర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఆయన మరణం పార్టీకి గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## విజయ పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని చైర్మన్ అమిత్ రెడ్డి,ఎండి చంద్రశేఖర్ రెడ్డికి వినతి



**కల్వకుర్తి. జనవరి 27 మన వార్త ప్రతినిధి** డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, విజయ పాల డైరీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ కడ్తాల్ మండల కేంద్రంలో విజయ పాల డైరీ రైతులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర విజయ పాల సహకార సంఘం చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, ఎండి చంద్రశేఖర్ రెడ్డిలను కలిసి వినతి పత్రం అందజేసినట్లు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, విజయ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ ఆధ్వర్యంలో విజయ పాడి రైతులతో కలిసి కలిసి వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో కడ్తాల్ మండల కేంద్రంలో ఎక్కువమంది రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాల కంటే కడ్తాల్ మండలంలో అత్యధికంగా 2,70,000 పాల ఉత్పత్తి కడ్తాల్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ కు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కడ్తాల్ మండలం నుంచి పెద్ద మొత్తంలో పాల సరఫరా జరుగుతుందని వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత పాడి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. పాల ధరలు పెంచాలని అదేవిధంగా విజయపాల ఉత్పత్తిలో కొనసాగుతున్న ఎస్ ఎన్ ఎఫ్ డి టెన్షన్ పరిధిని ఎత్తి వేయాలని వారు కోరినట్లు తెలిపారు. ఈ ప్రాంత రైతుల సమస్యలను విన్న చైర్మన్, ఎండి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు రంగయ్య, శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి,దశరథం, లాలు నాయక్, రాజ్యా నాయక్, పత్య నాయక్, నర్సింహారెడ్డి, ప్రవీణ్ యాదవ్, బాలా చారి, మల్లేష్, శంకర్, కృష్ణయ్య, హరియానాయక్, వెంకటేష్, పూర్యానాయక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డు సుభాష్ నగర్ కాలనీ ని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దడమే నా బాధ్యత కౌన్సిలర్ అభ్యర్థి కోడెల లలిత గణేష్ యాదవ్




**కల్వకుర్తి జనవరి 27 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని మున్సిపాలిటీ సుభాష్ నగర్ కాలనీ 8 వ వార్డులో కోడెల లలిత గణేష్ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా ముందస్తుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ రాబోయే కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో సుభాష్ నగర్ కాలనీ 8వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకురావడంజరుగుతుందని, 8వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని, సుభాష్ నగర్ కాలనీలో చాలా అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని సుభాష్ నగర్ కాలనీ ప్రజల కోరిక మేరకు సుభాష్ నగర్ ప్రజల మద్దతుతో 8వ వార్డు లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని, సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్నానని సుభాష్ నగర్ కాలనీ ఆదర్శవంతమైన కాలనీ 8వ వార్డు సుభాష్ నగర్ కాలనీ అని చెప్పే విధంగా తీర్చిదిద్దే బాధ్యత మాది అని, సేవ చేయడం లో తృప్తి ఉంటుందని త్వరలోనే కాలనీలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సుభాష్ నగర్ అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాలకు రావడం జరుగుతుందని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, 8 వ వార్డ్ లో మంచి స్పందన ఉందని స్వతంత్ర అభ్యర్థిగా ముందుకు వస్తున్నామని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే సుభాష్ నగర్ కాలనీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.

# గద్దెకు చేరిన కంక వనం

## ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతర

**మందమర్రి, జనవరి 27 (మన వార్త ప్రతినిధి):** ఏరియాలోని ఆర్కే 1ఏ గని పై సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గిరిజన జాతరలో ముఖ్యమైన



కంక వనాన్ని గిరిజన పూజారులు, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు అమ్మవార్ల గద్దెలకు చేర్చారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ, ఎస్ఓటు జీఎం జీఎల్ ప్రసాద్, యూనియన్ నాయకులు హాజరై, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, జనవరి 28 నుండి 31 వరకు ఆర్కే 1ఏ గనిపై నిర్వహించూ సమ్మక్క సారలమ్మ జాతరకు పట్టణ, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, ఉద్యోగులు అందరు విచ్చేసి, అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ పూజారి దూలం కనకయ్య గౌడ్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, రామకృష్ణాపూర్ ఏఐటీయూసి బ్రాంచ్ సెక్రెటరీ అక్బర్ అలీ, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ అశోక్, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి




**-పిడిఎస్యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం...**

**మంచిర్యాల, జనవరి 27 (మన వార్త ప్రతినిధి):** రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మార్క్స్ భవన్ లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని పిడిఎస్యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్, పలు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడు విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించారని గుర్తు చేశారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు విద్యార్థుల ఆలోచనలు మెరుగుపరిచి, అభివృద్ధి సాధించడానికి ఎన్నికల నుండి ప్రేరణ, చైతన్యవంతమై అనేకమంది రాజకీయ వ్యవస్థలో తమ ప్రభావాన్ని చూపుతారని తెలిపారు. క్యాంపస్ లలో ఎన్నికైన స్టూడెంట్స్ కమిటీ విద్యార్థులు విద్యారంగ సమస్యల పరిష్కరించడానికి ముందువరుసలో పోరాటాలు చేయడానికి ఉపయోగపడుతూ, సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపుతారన్నారు. విద్యార్థి ఎన్నికలు లేకపోవడంతో విద్యార్థుల డిమాండ్లను లేవనెత్తడం, పరిష్కరించడం సవాలుగా మారిందని తెలిపారు. 2006లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, 2007 యుజిసి ఆదేశాలు సైతం జారీ చేసినప్పటికీ దేశంలో కొన్ని రాష్ట్రాలలో యూనివర్సిటీలలో ఎన్నికలు నిర్వహించినప్పటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యార్థి సంఘాల ఎన్నికలు నిషేధిస్తూ, ఎన్నికలు జరపడం లేదన్నారు. విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తే విద్యార్థులలో నాయకత్వాన్ని పెంపొందించడానికి, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వం స్పందించి, విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించే విధంగా జిఓ జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్, యుఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, పిడిఎస్యూ నాయకుడు మహేష్, ఉపాధ్యక్షులు పి సికిందర్, నాయకులు కే కార్తీక్, జిల్లా కోశాధికారి సౌమ్య, అక్షయ, కృష్ణ, పివైఎల్ జిల్లా అధ్యక్షులు కే మనోహర్, యుఎస్ఎఫ్ఐ నాయకుడు మని చరణ్ లు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి



**మంచిర్యాల, జనవరి 27 (మన వార్త ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నామినేషన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను లక్షెట్టిపేట మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చేపట్టిన పోస్ట్ మార్టం కేంద్రం నిర్మాణ పనులను తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారి కోటేశ్వర్ తో కలిసి పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, ఓపి, రిజిస్టర్లు, పారిశుద్ధ్య పనుల నిర్వహణ ను పరిశీలించారు. అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పారిశుద్ధ్య నిర్వహణ పక్క బందీగా చేపట్టాలని తెలిపారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి జనవరి 27 మన వార్త ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలోని మైసిగండి గ్రామపంచాయతీలో నిన్న సాయంత్రం అనారోగ్యంతో జటోత్ కమ్లి మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని మైసిగండి గ్రామ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబానికి ఎలాంటి స్థిరాస్తులు లేవని తెలుసుకుని నిరుపేద కుటుంబానికి చెందిన జటోత్ కమ్లి కుటుంబ సభ్యులకు అండగా నిలిచి అధైర్య పడొద్దని ఏలాంటి సహాయ సహకారాలు చేయడానికి తను ముందుంటానని మృతురాలి కుటుంబానికి భరోసా కలిగించి తమ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున వెంటనే మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి జటోత్ కమ్లి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ మాజీ ఎంపిటిసి సక్రి గ్రామ కమిటీ అధ్యక్షుడు రవి నాయక్ మాజీ వార్డు సభ్యులు పత్తి నాయక్ నాయకులు శీను శివ శీను మల్లేష్ గోపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ సింధూర పూజ...




**నార్సింగి జనవరి 27 ( మన వార్త ప్రతినిధి)** అష్టోత్తర 108 సింధూర పూజ కార్యక్రమం మెదక్ కు చెందిన ప్రభాకర్ శర్మ పంతులు దీక్షబూని ఆదరణ లేని 108 హనుమాన్ దేవాలయాల్లో చందన సింధూరం పూజా కార్యక్రమాలు నిర్వహించి నిత్య పూజలు అందుకునేలా చేయాలని ఒక మంచి ఉద్దేశంతో దాదాపు ఇప్పటివరకు 26 గ్రామాల్లో పూజలు అందుకొని పురాతన హనుమాన్ విగ్రహాలకు చందన సింధూరం ఏర్పాటులో భాగంగా మంగళవారం నార్సింగ్ మండలంలోని శేరిపల్లి గ్రామంలో వీర హనుమాన్ విగ్రహం వద్ద సింధూర చందనం పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెదక్ కు చెందిన హనుమాన్ భక్త బృందం స్థానిక సర్పంచ్ సంతోష గౌండస్వామి పాల్గొని ఘనంగా సింధూర చందన పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభాకర్ శర్మ మాట్లాడుతూ 108 హనుమాన్ సింధూర పూజలు ఎన్ని ఆటంకాలు వచ్చినా ఆపేది లేదని ఎట్టి పరిస్థితిలో పూజలకు నోచుకోలేని హనుమాన్ విగ్రహాలకు సింధూర పూజ నిర్వహించి ప్రతిరోజు పూజలు నిర్వహించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు పురోహితులు నిత్య పూజలు చేస్తూ గుళ్ళు గోపురాలు బాగుండే విధంగా చూస్తూ హిందువులే బ్రాహ్మణులకు జీవనాధారం అని హిందూ ధర్మాన్ని కాపాడేందుకు పురోహితులు కృషి చేయాలని తెలిపారు పురోహితులు పెళ్లిళ్లు పేరంటాలు చేసుకుంటూ కొన్ని గ్రామాలలో దేవాలయాలనే మర్చిపోవడం జరుగుతుందని ఇప్పటికైనా పురోహితులు దేవాలయాలలో నిత్య పూజలు చేస్తూ హిందూ ధర్మాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంతోష గౌండస్వామి యాదవ్, కరణం ప్రభాకర్ శర్మ ఫ్యాక్టరీ హనుమాన్ ఆలయ పూజారి పిల్లి కోటల్, బోనగిరి చంద్రశేఖర్, ఆంజనేయులు, యాదగిరి గౌడ్, శ్రీనివాస్, రాజు చారి, నాగరాజు, చంద్రశేఖర్, కృష్ణమూర్తి, వార్డు సభ్యులు అరుణ్ యాదవ్, నవీన్, శ్రీనివాస్, గ్రామస్తులు అయ్యోరి లక్ష్మణ్, కాళీ చరణ్, రామా గౌడ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా ఎల్లప్పుడు టిబిజికేఎస్



**మందమర్రి, జనవరి 27 (మన వార్త ప్రతినిధి):** అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికేఎస్) ఎల్లప్పుడు కార్మికులకు అండగా ఉంటూ, వారి సమస్యలు పరిష్కరించడానికి, హక్కుల సాధనకు కృషి చేస్తుందని యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు జె రవీందర్ లు తెలిపారు. ఏరియాలోని అన్ని గనులు విభాగాలలో మంగళవారం యూనియన్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన వేడుకలు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గని యూనియన్ పిట్ కార్యదర్శి వీరారెడ్డి యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, అనంతరం యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిబిజికేఎస్, బిఆర్ఎస్ నాయకులు బడికెల సంపత్, బత్తుల శ్రీనివాస్, భూపెల్లి కనకయ్య, సీపెల్లి రాజలింగు, రవి యాదవ్, మధు సుధన్ రెడ్డి, కొంగుల తిరుపతి రెడ్డి, బోరిగం వెంకటేష్, బర్ల సదానందం, పల్లె నర్సింగ్, నల్వాల సమ్మయ్య, పూసల ఓదెలు, బీరం రాజయ్య, రవి వర్మ, తొగరి వెంకన్న, మొగురం శ్రీనివాస్, వొద్దం సాగర్, సంగర్తి సంతోష్, తొగిరి లింగమూర్తి, ఎండి ముస్తఫా, అందే శ్రీకాంత్, బెల్లం అరుణ్, మంత్రి మహేష్ కుమార్, ఫిల్టర్ బెడ్ శేఖర్, రామ్ శేఖర్, ముల్కల రమేష్, సంగి రవి, రవికాంత్, రంజిత్, కాంపల్లి సుధాకర్, శ్రీనివాస్, శనిగారపు వరుణ్, వంశీ, సన్ను, పి రమేష్, సాగర్, శివ నాయక్, బొడ్డు మల్లేష్, తోట శ్రీనివాస్, పోలు సంపత్, సతిని రాజేందర్, శ్రీకాంత్, బుడుమల్ల రాజయ్య రమేష్, సాయి క్రిష్ణ, బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించే రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట జిల్లా, జనవరి 27, మన వార్త ప్రతినిధి** సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహించేరిటర్నింగ్అధికారుల శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించాం. అలాగే జిల్లాలో చేర్యాల, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు సైతం పగడ్బందిగా నిర్వహించాలనిఆదేశించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామినేషన్, పోలింగ్ బూత్ అరేంజ్మెంట్, కౌంటింగ్ ప్రక్రియ గూర్చి మాస్టర్ ట్రైనర్ అందించే శిక్షణ క్లుప్తంగా నేర్చుకోవాలని రిటర్నింగ్ అధికారులకు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ అందించిన ఎలక్షన్ కరదీపిక లోని మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియజరపాలనిసూచించారు. ప్రతి అర్ఓ ఎలక్షన్ కరదీపికను ఒక భగవద్గీతలా భావించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎలక్టోరల్ రోల్ అతి ముఖ్యమైనదని తెలిపారు. మంచి శిక్షణ పొంది మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఒక నిబద్ధతతో పనిచేయాలనీ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలోహుస్నాబాద్, దుబ్బాక మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్, రమేష్, మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తపస్ జిల్లా ఉపాధ్యక్షునిగా మోకెనపల్లి శ్రీనివాస్



**మంచిర్యాల, జనవరి 27 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల ప్రజా పరిషత్ గంగారం పాఠశాల ఉపాధ్యాయుడు మోకెనపల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం నియమాలు పాటిస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# నేడు ముంజంపల్లికి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ రాక

**శంకరపట్నం/మానకొండూర్: జనవరి 27(మనవార్త ప్రతినిధి)** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ బుధవారం కరీంనగర్ జిల్లాకు రానున్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, నిధుల కోత విధించడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగానే మానకొండూర్ మండలం ముంజంపల్లి గ్రామంలో ఉపాధి కార్మికులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డాక్టర్ కవ్వంపల్లి కోరారు.

# రోడ్డుపై వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు



**బెజ్జంకి, జనవరి 27(మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామం నుండి తిమ్మాయపల్లి గ్రామాలకు పోయే మూలమలుపు రహదారి పక్కన ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోయి నీరంతా రోడ్డుపై వృధాగా పోతుంది.గత కొన్ని నెలల నుండి మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ ను మరమ్మత్తు చేసి నీరు వృధా పోకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# స్నేహిత'పై విద్యార్థులకు అవగాహన




**శంకరపట్నం:జనవరి27(మనవార్త ప్రతినిధి )**శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత కార్యక్రమంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మ,మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత,అగ్రికల్చరల్ ఆఫీసర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు సేఫ్ టచ్,అన్‌సేఫ్ టచ్ (మంచి స్పర్శ,చెడు స్పర్శ) గురించి,సోషల్ మీడియా వలన కలిగే నష్టాలు,డ్రగ్స్ వల్ల వచ్చే దుష్పరిణామాలు,స్వీయ రక్షణ వంటి అంశాలను వివరించారు.ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఎలా ఫోన్ చేయాలి అనే విషయాన్ని తెలియజేశారు.విద్యార్థుల శారీరక,మానసిక అభివృద్ధికి పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించి,రోజువారీ ఆహారంలో పోషక విలువలున్న పదార్థాలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ,ఉపాధ్యాయ బృందం,ఏఎన్ఎం,వివో సభ్యులు,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# అంబాలాపూర్ వాసికి 'స్వర్ణనంది' పురస్కారం



**శంకరపట్నం:జనవరి27(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామానికి చెందిన జక్కి మంజులకు హైదరాబాద్ లో నిర్వహించిన 'ఆల్ ఇన్ వన్ టాలెంట్ అవార్డ్స్-2026' వేడుకల్లో ప్రతిష్ఠాత్మకమైన స్వర్ణనంది అవార్డు లభించింది.చిన్నతనం నుంచే గాయనిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మంజుల ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఆర్గనైజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్, ప్రముఖ యాంకర్ సమీర్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు.

# సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు..



**సిద్దిపేట జిల్లా, జనవరి 27, మన వార్త ప్రతినిధి** సీఎం కప్ లో భాగంగా మర్కూక్ మండల స్థాయి క్రీడా పోటీలను జనవరి 29రోజున(వాలీబాల్,ఖో -ఖో ) జనవరి,30రోజున(కబడ్డీ,అట్లెటిక్స్ )రెండురోజులపాటుజిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాల,మర్కూక్‌ఆవరణలోసీఎం కప్ మండల స్థాయిక్రీడా పోటీలునిర్వహించబడనున్నాయి.29వ తేదీ ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ లో క్రీడాపోటీలుప్రారంభమవుతాయి.ఈ పోటీలు ఫిజికల్ డైరెక్టర్లు రజినీ గారు, స్వామి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ నీలా దేవి ఆధ్వర్యంలో నిర్వహించబడును.పోటీ విభాగాలు : కబడ్డీ ఓపెన్,వాలీబాల్ అండర్ 18(జూనియర్)ఖో-ఖో) అండర్ 18(జూనియర్ )చెస్ అథ్లెటిక్స్ కావున గ్రామపంచాయతీ స్థాయిలో గెలుపొందిన జట్లు సూచించిన వేదికకు తప్పనిసరిగా హాజరై ఈ పోటీల్లో పాల్గొనవలసిందిగా కోరడమైనది.ఈ సందర్భంగా సియమ్ కప్ మండల కమిటీ చైర్మెన్ -మండల అభివృద్ధి అధికారి విక్రమ్ ,కన్వీనర్ - మండల విద్యాధికారి వెంకట్రాములు సంబంధిత గ్రామపంచాయతీకార్యదర్శులు,సర్పంచ్ లను తమ గ్రామ జట్లు ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా చూడాలని కోరినారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నటైపిస్ట్ రమేష్



**బెజ్జంకి, జనవరి 27(మన వార్త ప్రతినిధి)**77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా స్థాయిలో విధులను సమర్థవంతంగా నిర్వర్తించిన బెజ్జంకి మండల తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే ఉద్యోగి టైపిస్ట్ టి రమేష్ సేవలను గుర్తించి, సిద్దిపేట కలెక్టర్ హైమావతి ప్రశంస పత్రాన్ని అందజేశారు.

# ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు...



**-నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 27**తేది 27.01.2026 న తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి నందున కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లాలోని ప్రజలు గమనించి వివిధ సమస్యల పై అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావొద్దని తెలిపారు.

# పింగళి రాజిరెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం..

**ఇల్లందకుంట, జనవరి 27, (మనవార్త ప్రతినిధి):**ఇల్లందకుంట మండలం బూజునూరు గ్రామం పింగళి రాజిరెడ్డి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి అండగా కటంగూరి రాజారెడ్డి ముందుకు వచ్చారు. మృతుడి సతీమణి విజయకు రూ.30,000 నగదు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కటంగూరి రాజారెడ్డి మాట్లాడుతూ, అకస్మాత్తుగా కుటుంబ పెద్దను కోల్పోయిన బాధను మాటల్లో చెప్పలేమని, ఇలాంటి కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైతే కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాజారెడ్డి సన్నిహితులు మావురపు గణపతి రెడ్డి, మావురపు రాజిరెడ్డి, కటంగూరి రాజమహెందర్ రెడ్డి, కటంగూరి రాజారెడ్డి వీరాభిమాని ఎడ్ల కిషన్ రెడ్డి పాల్గొని, మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పి తమ సానుభూతిని తెలిపారు.



# నిస్వార్థంగా రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దశరథ్ నాయక్ చేస్తున్న సేవలు అభినందనీయం



**కల్వకుర్తి జనవరి 27 మన వార్త ప్రతినిధి**

కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తన రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు అభినందనీయమని మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మాధవసేవ మానవ సేవ అంటూ కడ్తాల్ మండల కేంద్రంలో ఎనలేని సేవలు చేస్తు నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న ట్రస్ట్ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని ఎంతోమంది నిరుపేద అమ్మాయిల పెళ్లిళ్లకు21000 వేల రూపాయలు ఒక పట్టు చీర. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం మండల కేంద్రంలో ఎవరైనా చనిపోతే 5000 రూపాయలను యువతను ఉత్సాహము ఇస్తూ క్రీడల పోటీలు మొదటి బహుమతి రెండో బహుమతిగా భారీ నజరాణాలు హెల్త్ క్యాంపులు విద్యార్థినీ విద్యార్థుల పై చదువులకు సహాయ సహకారాలు చేస్తూ అనాధలకు అభాగ్యులకు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేస్తూ ముందుకు వెళ్తున్న ఏకైక ట్రస్ట్ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని ఆయన కొనియాడారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న కానిస్టేబుల్



**బెజ్జంకి,జనవరి 27(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆవరణలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న నంగునూరు నరేష్ తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వం మీయొక్క సేవలను జిల్లా స్థాయిలో గుర్తించి సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి చేతుల మీదుగా సోమవారం ప్రతిభ పురస్కారం అందజేశారు.ఈ సందర్భంగా సిద్దిపేట కలెక్టర్ హైమావతి,సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని,పోలీసులు నిరంతరం చట్టాన్ని గౌరవిస్తూ విధులు నిర్వహించాలని,ప్రతి ఒక్కరు ఫిర్యాదుదారులతో క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని పోలీసులకు సూచించారు.

# రాజా రాజేశ్వర స్వామి జాతర మహోత్సవం రావుట్ల గ్రామంలో...



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 27**సిరికొండ మండలం రావుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ గడి మాకుల రాజరాజేశ్వర స్వామి జాతర మహోత్సవాలు జరుగుతాయి తేదీ 1-02-2026 ఆదివారం రోజున ఉదయం అకాండ దీపారాధన,ఆదిమూల మా గణపతి పూజ, రుద్రాభిషేకం, ధ్వజ పతకం,నవగ్రహ పూజ,రుద్ర హోమం, బలిదానం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును సాయంత్రం స్వామివారి రథోత్సవం సాయంత్రం భజన కార్యక్రమం జరపబడును మరుసటి రోజు ఉదయం తేదీ 2-2-2026 రోజున ఉదయం రుద్రాభిషేకం స్వామి వారి అన్న పూజా కార్యక్రమం జరుపబడును సాయంత్రం స్వామివారి పల్లకి సేవ గ్రామంలోని ఊరేగింపు నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి స్వామి వారి ఆశీర్వాదం పొందుకోవాలని కోరుచున్నాము.

# సమ్మక్క-సారలమ్మ జాతర విధులపై ఉద్యోగులకు అవగాహన



**శంకరపట్నం:జనవరి27(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నంలో జరిగే సమ్మక సారలమ్మ జాతరకు జీపీఓలకు,మరియు పంచాయతీ కార్యదర్శులు నివర్తించవలసిన విధుల మీద మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు.జాతర నిర్వహించే ప్రాంతాలను ఏడు క్లస్టర్లుగా విభజించి ప్రతి క్లస్టర్ కు ఒక జీపీఓ,ఒక పంచాయతీ కార్యదర్శి ఒక కారోబార్ మరియు ముగ్గురు మల్టీపర్పస్ వర్కర్ లను కేటాయించి జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు,శానిటేషన్ తోపాటు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాతర ఛైర్మెన్ గుర్రం స్వామి,జాతర ఈవో,ఎమ్మార్వో,సురేఖ,సర్పంచ్ రాజేంద్ర ప్రసాద్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయంలో భక్తుల సౌకర్యాలపై ఈవో ప్రత్యేక దృష్టి



**-ఈవో కే. దామోదర రావు ఆధ్వర్యంలో సమగ్ర పరిశీలన...**

**భద్రాచలం,జనవరి 27. (మన వార్త ప్రతినిధి).**భద్రాచలంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి నిత్యం వేలాదిగా తరలివచ్చే భక్తులకు మరింత సుఖదాయకమైన దర్శనం, ప్రసాదాల పంపిణీ సౌలభ్యం కల్పించే దిశగా దేవస్థానం అధికారులు కీలక చర్యలు చేపట్టారు. ఆలయ నిర్వహణాధికారి (ఈవో) కే. దామోదర రావు మంగళవారం ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా పర్యటించి, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా గమనించారు.ప్రత్యేకంగా వారాంతాలు, పండుగలు మరియు సెలవు దినాల్లో అధిక సంఖ్యలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సేవలు మరింత సులభతరం చేసే విధానాలపై ఈ పరిశీలనలో ప్రధానంగా దృష్టి సారించారు. దర్శనానికి ఎక్కువసేపు వరుసల్లో నిలబడాల్సి వస్తున్న పరిస్థితిని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో చర్చించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అదనపు ప్రసాదాల కౌంటర్ల ఏర్పాటు, ఉచిత దర్శన క్యూ లైన్ల పునర్వ్యవస్థీకరణ, ప్రవేశ􀀀నిష్క్రమణ మార్గాల్లో మార్పులు, భక్తుల కదలిక సులభంగా ఉండేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను ఈవో సమీక్షించారు. అలాగే వృద్ధులు, వికలాంగులు, మహిళలు, చిన్నారులతో వచ్చే కుటుంబాలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించే అంశంపై కూడా అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ పరిశీలన కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఈ.వి. రవీంద్రనాథ్, దేవస్థాన సిబ్బంది శ్రావణ్ కుమార్, అనిల్ ఈవోకు తోడుగా ఉన్నారు. ఆలయ ప్రాంగణంలో అవసరమైన నిర్మాణ మార్పులు, తాత్కాలిక ఏర్పాట్లపై ఇంజనీరింగ్ అధికారులు సాంకేతికంగా పరిశీలించారు. భక్తులు ఆలయ నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటికి తక్షణ పరిష్కారాలు అందించాలన్నదే దేవస్థానం నిర్వహణ యొక్క ప్రధాన లక్ష్యమని ఈవో దామోదర రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భక్తుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, ఆలయ సేవలను మరింత మెరుగుపరిచే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.ఈ ప్రత్యేక పరిశీలన ఫలితంగా రాబోయే రోజుల్లో భద్రాచలం ఆలయానికి వచ్చే భక్తులు మరింత సౌకర్యవంతమైన, ఆహ్లాదకరమైన దర్శన అనుభవాన్ని పొందగలరని దేవస్థానం అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# గడ్డం మీద తండా సర్పంచ్ కేతవత్ రాంసింగ్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వం కలవడం జరిగింది



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) జనవరి 27**సిరికొండ మండలం గడ్డమీద తండా గ్రామపంచాయతీ సర్పంచ్ కేతావత్ రాంసింగ్ నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి సార్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డమీద తండా గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లి, రోడ్లు తాగునీరు, డ్రైనేజీ, అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది.ఈ అభ్యర్థనలకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి సానుకూలంగా స్పందించి, గడ్డమీద తండా గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వేల్మా భాస్కర్ రెడ్డి , తండా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు నాయక్, బట్టు లక్ష్మణ్, మెగావత్ మంగ్యా, కాశీరాం, మెట్టు మరి తండా మాజీ సర్పంచ్ కేతావత్ బాల్ సింగ్, లక్పతి తదితరులు పాల్గొన్నారు.

# గడ్డివానిపల్లి గ్రామంలో ప్రజా బాట..



**ఇల్లందకుంట,జనవరి 27( మన వార్త ప్రతినిధి):**గడ్డివానిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ ఏఈ సుష్మ హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షేత్ర సాయి (గ్రామస్థాయిలో) విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకోవడం ఆ సమస్యలకు వెంటనే పరిష్కారం చేశారు. గ్రామ స్థాయిలో విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, ఏ సమస్యలు ఉన్నాగాని మా దృష్టికి తీసుకు రావాలని, మాదృష్టికి వచ్చిన వెంటనే ఆ సమస్యలను పరిష్కార మార్గంగా కృషి చేస్తామని తెలిపారు.గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్నటువంటి విధి స్తంభాల సమస్య గాని ట్రాన్స్ఫర్ల గురించి గానీ లూజ్ లైన్ల సమస్యల పైన ఏ ఈ కి వివరించారు. ప్రతిదానికి ఏఈ సానుకూలంగా స్పందించి సమస్య సాధన దిశగా ప్రయత్నం చేయడం జరిగింది.గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏఈ సుష్మ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ దీపక్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్మెన్ రవీందర్, హెల్పర్ శివ తో పాటుగా పంచాయతీ సెక్రెటరీ సంతోష్, మల్లయ్య, రాజు, కొమురయ్య, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి, వినయ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిజేపీ తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యం..

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి)**జమ్మికుంట మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తామని, పట్టణ రూపురేఖలు మారుస్తామని,మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి తో



సాధ్యం అవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విజయ సంకల్ప యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆబాది జమ్మికుంట శివాలయం నుండి ప్రారంభమై గాంధీ చౌరస్తా మీదుగా రామన్నపల్లిలోని హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి గత కెసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందేమీ లేదని, పట్టణాల అభివృద్ధి వెనుకబాటుకు ఆ రెండు పార్టీలే కారణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ేమున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో జమ్మికుంట లోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో రూ.6.5 కోట్ల కెలో ఇండియా నిధులతో నాలుగు లైన్ల అత్యాధునిక సింథటిక్ ట్రాక్ నిర్మాణం కానుందని, ఇది జమ్మికుంట కే తలమానికంగా మారనుందన్నారు. ప్రపంచ అథ్లెటిక్ ప్రమాణాలతో రూపొందునున్న ఈ ట్రాక్ ఉత్తర తెలంగాణ క్రీడాకారులకు ఓ వరం లాంటిదని, ఇక్కడ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణను అందిస్తుందన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జమ్మికుంటను మరింత అభివృద్ధి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని , రైల్వే స్టేషన్ ను , పట్టణాన్ని అభివృద్ధి పథంలో కి తీసుకురావడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో, కేంద్ర ప్రభుత్వ నిధులతో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత బిజెపి తీసుకుంటుందని, జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ఆకాశం ఇవ్వాలని కోరారు. బి, ఆర్ ఎస్ , కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉన్నారని , ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజల దీవెనలతో మున్సిపాలిటీపై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జమ్మికుంట మున్సిపల్ ఇంచార్జి గోలి మసూద్ రెడ్డి, జెడ్ పీస్ మాజీ చైర్మన్ కనుమల గణపతి- విజయ, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల రఘు, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, సర్పంచులు కావిడి కుమార్ స్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, పుప్పాల రాజారం కార్యకర్తలు, అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు.

# మొన్న కాంగ్రెస్-నేడు బిఆర్ఎస్..



**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి):**ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ సురంజన్ మంగళవారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనుకున్న స్థాయిలో ఆదరణ లేదని, జమ్మికుంట మున్సిపాలిటీలో గెలిచే అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని నమ్మకం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ నెరవేర్చడం లేదని అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో ఎదురు ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, కే డీ సిసి మాజీ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు భాస్కర్, దిలీప్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ఆశ్రమానికి చేయూత..



**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి):**వీణవంక మండల కేంద్రానికి చెందిన వీరం స్రవంతి జేఎన్టీయూ మంథని కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్నారు. జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమాన్ని మంగళవారం సందర్శించి, పదివేల రూపాయల విలువగల కిరాణా వస్తువులను ఆశ్రమానికి అందజేశారు. ప్రత్యేక తరగతి గదుల వద్ద బాలికలకు మూత్రశాల నిర్మాణానికి హామీచినట్లు ఆశ్రమ నిర్వాహకులు బుచ్చిరాముకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్రవంతి అమ్మ, నాన్న వీరం నారాయణ వీరం విజయలక్ష్మి, కుటుంబ సభ్యులు, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.స్రవంతి కుటుంబ సభ్యులందరికీ పేరెంట్స్ కమిటీ తరపున ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపాలిటీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**-ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష..**

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముది...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి జనవరి 27** మున్సిపాలిటీ ఎన్నికలను సమర్ధవంతంగా , శాంతి యుతంగా , స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.



మంగళ వారం రోజు హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు , రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి ,హోహో ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు , ఎస్పీలలు , మున్సిపల్ కమీషనర్లతో మున్సిపాలటి ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో 116 మున్సిపాలటీలు , 7 కార్పొ రేషన్లకు ఎన్నికల నిర్వహణలకు సన్నద్ధంగా ఉండాలని , ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట అమల్లోకి వస్తుందని తెలిపారు. అలాగే ఎన్నికల నియమ నిబంధలకు అనుగుణంగా వ్యవహరించి , ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని , పోలింగ్ బూతులలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని , నామినేషన్ల స్వీకరణ , స్క్రూటి నీలలో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూడాలని అన్నారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాటకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలను సిద్దంగా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల విజయవంతంగా నిర్వహించారని , అలాగే మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయలన్నారు. విదుల్లో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల విధుల్లో తగినంత సిబ్బందిని నియమిస్తామని అన్నారు. వీసి లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు , ఎస్.పి అక్షాంశు యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు , మున్సిపల్ కమీషనర్ల తో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కి అను గుణంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీవోలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని నిరసన..



**జమ్మికుంట, జనవరి 27( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామంలో బీజేపీ ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంలో పేరు మార్పు,నూతన మార్గదర్శకాలకు నిరసనగా జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామంలో నిరసన తెలిపారు.వెంటనే ఆ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు,కరీంనగర్ టీపీసీసీ అబ్జర్వర్,నమిండ్ల శ్రీనివాస్,టీపీసీసీ అబ్జర్వర్ మహమ్మద్ గౌస్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వం పథకాలను తీసివేయడం తప్ప కొత్తగా ఏవీ తీసుకురావట్లేదని,ప్రజలకు ఉపయోగపడే పథకాలు తీసివేయడం తప్ప బీజేపీ చేసింది ఏం లేదని అన్నారు.అనంతరం ఈ పథకం కొనసాగించాలని ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో తనుగుల గ్రామ సర్పంచ్ జక్కే కిరణ్,వార్డ్ సభ్యులు, మాచనపల్లి గ్రామ సర్పంచ్ పర్లపల్లి విజయ్,మడిపల్లి గ్రామ సర్పంచ్ పసుల తిరుమల-వెంకటేష్,వావిలాల గ్రామ సర్పంచ్ కొండ అర్జున్,నగురం గ్రామ సర్పంచ్ కవ్వంపల్లి సంపత్,నాగారం గ్రామ సర్పంచ్ కటకం మమత-ప్రదీప్,భీంపల్లి సర్పంచ్ వాసాల శ్రీనివాస్,జమ్మికుంట మండల అధ్యక్షుడు పరశురామ్,మండల అధ్యక్షురాలు తోట స్వప్న,పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,మార్కెట్ డైరెక్టర్లు,కరీంనగర్ యూత్ జిల్లా కార్యదర్శి సజ్జు,జిల్లా సెక్రెటరీ నాగరాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్,ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరి సదానందం,వాసాల రామస్వామి,మైనారిటీ నాయకులు,మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.


# అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న రామమ్మ పేట గ్రామస్తులు



**పెబ్బేరు,జనవరి27 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలంలోని రాంపూర్ ఇసుక మాఫియా చెలరేగిపోతున్నది. రాత్రి, పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు.ప్రశ్నించిన వారిని, అడ్డుకున్న వారిని బెదిరిస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇసుక తరలిస్తూ పంటలను సైతం ధ్వంసం చేస్తున్నారు. అధికారుల అండదండలతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు.అక్రమ ఇసుక రవాణాను రామమ్మ పేట గ్రామస్తుల అడ్డగింత.. మంగళవారం మండలంలోని రాంపూర్ గ్రామ సమీపంలోని కొత్తూరు వాగు నుంచి అక్రమ ఇసుక తరలింపు చేస్తుంటే రామమ్మ పేట గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానులు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.అనుమతి లేకుండా ఇసుకను ఎలా తరలిస్తారని ప్రశ్నించడంతో అక్కడున్న వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు.రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవాలని గ్రామస్తులు అనేక సార్లు అడ్డగింత చేశారు. అధికారులు చర్యలు తీసుకొని అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.విచారణ జరిపి కేసు నమోదు చేస్తాం...పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి: అక్రమ ఇసుక ట్రాక్టర్ల అడ్డగింతపై గ్రామస్తుల సమాచారంతో మా పోలీస్ సిబ్బందిని అక్కడికి పంపించడం జరిగిందని ఎనిమిది ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చామని విచారణ జరిపి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

# ఎస్సారెస్పీ కెనాల్ లో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

**- రెండు రోజుల గాలింపు తర్వాత విషాదాంతం...**



**శంకరపట్నం:జనవరి27(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన సాధుల అనిల్ (21)అనే యువకుడు రెండు రోజుల క్రితం ఎస్సారెస్పీ కెనాల్ లో గల్లంతై మృతి చెందినట్లు నిర్ధారణ అయింది.విషయం తెలుసుకున్న పోలీసులు,కుటుంబ సభ్యులు,గ్రామస్తులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టగా,రెండు రోజులపాటు ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం 9గంటలకు కొత్తగట్టు శివారులోని డంపింగ్ యార్డ్ సమీపంలో ఎస్సారెస్పీ కెనాల్ లో మృత దేహం లభ్యమైనట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.పంచనామా నిర్వహించి,పోస్టుమార్టం అనంతరం మృతుడి తల్లి సాదుల స్వరూపకు మృతదేహాన్ని అప్పగించినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**-నాప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు...**

**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తాయని నాప్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో జరిగిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలను స్నేహపూర్వక వాతావరణం లో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలను తీగల ప్రకాష్ గౌడ్ ,అభిరామ్, పెద్దూరి అజయ్ క్రికెట్ పోటీలకు నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ పోటీల్లో రాజన్న ఎలెవన్, వేములవాడ జట్టు విన్నర్ గా, రాచర్ల గొల్లపల్లి జట్టు రన్నర్ గా గెలుపొందారు. విజేతలకు మొదటి బహుమతి 20,వేల రూపాయల నగదును కప్ ను, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్, రెండో బహుమతిని ఉపసర్పంచ్ పొన్నాల మణెమ్మ, పదివేల రూపాయల నగదు,కప్ ను వీరిరువు స్వంత ఖర్చులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం తో పాటు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు నరసయ్య మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సాబేర బేగం,మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల ముందు సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు....**
**-కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....**



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు వెల్దండి దేవదాస్, దూస వినయ్ ,గౌడరాజు పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్,నాయకులు మండల సత్యం,గోవిందు రవి, ఆడెపు భాస్కర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గార్లు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి పార్టీలో చేరడం జరిగింది అన్నారు.. 10 సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అన్ని వర్గాల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు..

## సమ్మక్క సారలమ్మ పండుగా జాతర ఏర్పాట్ల పరిశీలన



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 27 :** ఈనెల 29 నుండి మూడు రోజులపాటు అతిపెద్ద వనదేవతల పండగ అయినా సమ్మక్క సారలమ్మ పండగ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లో జరగనుండగా అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులు వాహనాలు ఎక్కడ పార్కింగ్ చేయాలో అట్టి స్థలాన్ని స్థానిక ఎస్సై రాహుల్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి,చల్ల మహేందర్ రెడ్డి , మిట్టపల్లి బాలయ్య పద్మారెడ్డి, తదితరులు ఉన్నారు

## పడిపోతున్న డాలర్ నిలకడగా రూపాయి పెట్టుబడులకు బిగ్ ఛాన్స్..!



**హైదరాబాద్** ప్రపంచ కరెన్సీ మార్కెట్లలో తీవ్ర ఒడిదుడుకులు కొనసాగుతున్నాయి. ప్రధాన కరెన్సీలతో పోలిస్తే అమెరికా డాలర్ బలహీనపడుతుండగా భారత రూపాయి మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ సుమారు రూ.90 వద్ద నిలకడగా ఉందని ఆర్థిక వర్గాలు వెల్లడించాయి. డాలర్ బలహీనత కారణంగా భారత్‌లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.అమెరికా కేంద్ర బ్యాంకు వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చన్న అంచనాలు డాలర్‌పై ఒత్తిడిని పెంచుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు కూడా డాలర్ విలువ పడిపోవడానికి కారణమవుతున్నాయి. భారత్ నికర దిగుమతిదారుగా ఉండటంతో రూపాయిపై కొంత భారం ఉన్నప్పటికీ విదేశీ పెట్టుబడులకు అనుకూల పరిస్థితులు ఏర్పడటం రూపాయికి మద్దతుగా నిలుస్తోంది. స్వల్పకాలంలో రూపాయి ఇదే స్థాయిలో కొనసాగవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.గత 18 నెలలుగా భారత షేర్ మార్కెట్లలో విదేశీ పెట్టుబడిదారులు నికర అమ్మకందారులుగా ఉన్నారు. దీని వల్ల పలు రంగాల్లో షేర్ల ధరలు ఆకర్షణీయ స్థాయికి చేరాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే అక్కడ లాభాలు తగ్గి భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.డాలర్ బలహీనతతో అవకాశాలు పెరిగినా కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సముద్ర రవాణా మార్గాల్లో అంతరాయాలు లేదా ముడిచమురు సరఫరాలో సమస్యలు తలెత్తితే డాలర్‌కు మళ్లీ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని సూచిస్తున్నారు. అయినప్పటికీ భారత ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉండటం వల్ల ప్రపంచ స్థాయి ఒడిదుడుకుల మధ్య కూడా రూపాయి ప్రస్తుత స్థాయిలోనే కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు.

## వాహనదారులకు సూపర్ శుభవార్త..



**ముంబై** భారత్ యూరప్ మధ్య దశాబ్దాలుగా నడుస్తున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తుది దశకు చేరింది. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే దేశీయ మార్కెట్‌లో కార్ల ధరలు భారీగా తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటివరకు యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై విధిస్తున్న సుంకాలు చాలా ఎక్కువగా ఉండటంతో మధ్య తరగతి కారు కూడా లగ్జరీ స్థాయికి చేరుతోంది. యూరప్‌లో 30 లక్షల ధర ఉన్న కారు భారత్‌కు వచ్చేసరికి సుంకాలు కలిపి 65 నుంచి 70 లక్షల వరకు పెరుగుతోంది. ఈ కారణంగా మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడి, వోల్వో, వోక్స్‌వ్యాగన్ వంటి బ్రాండ్లు పరిమితంగానే అమ్ముడవుతున్నాయి. దేశీయ పరిశ్రమను కాపాడేందుకు టాటా, మహీంద్రా, మారుతి వంటి సంస్థలకు పోటీ తగ్గించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం భారీ సుంకాలు విధించింది.అయితే ఇప్పుడు యూరప్‌తో ఒప్పందం కుదిరితే ప్రస్తుత 100 నుంచి 110 శాతం సుంకాన్ని మొదటి దశలోనే 40 శాతానికి తగ్గించే ప్రతిపాదన ఉంది. తరువాత దశలవారీగా దీనిని 10 శాతం వరకు తీసుకెళ్లే ఆలోచన కూడా ఉంది. అయితే ఇది ఒక నిర్దిష్ట కోటాకు మాత్రమే వర్తించే అవకాశం ఉంది. ఈ తగ్గింపుతో కారు ధరలు అమాంతం తగ్గిపోతాయి. యూరప్‌లో 30 లక్షల ధర ఉన్న కారు 40 శాతం సుంకంతో భారత్‌లోకి వస్తే దాదాపు 45 నుంచి 50 లక్షలకే లభించే అవకాశం ఉంటుంది.ఉదాహరణకు మెర్సిడెస్ బెంజ్ సీ క్లాస్ యూరప్‌లో సుమారు 37 లక్షలు కాగా ప్రస్తుతం భారత్‌లో దాదాపు 90 లక్షలు అవుతోంది. సుంకం 40 శాతానికి తగ్గితే ఈ ధర సుమారు 53 లక్షలకు దిగివచ్చే అవకాశం ఉంది. బీఎండబ్ల్యూ 3 సిరీస్ యూరప్‌లో సుమారు 42 లక్షలు కాగా ప్రస్తుతం కోటికి పైగా ఉంది. సుంకం తగ్గితే ఇది దాదాపు 60 లక్షల వరకు తగ్గొచ్చు. వోక్స్‌వ్యాగన్ టిగువాన్ యూరప్‌లో సుమారు 36 లక్షలు ఉండగా భారత్‌లో 86 లక్షలు అవుతోంది. సుంకం తగ్గితే సుమారు 51 లక్షలకు చేరే అవకాశం ఉంది. వోల్వో ఎక్స్ సీ 60 యూరప్‌లో 52 లక్షల కారు కాగా భారత్‌లో 1.23 కోట్లు అవుతోంది. తగ్గింపు అమలైతే ఇది సుమారు 72 లక్షలకే అందుబాటులోకి రావచ్చు. ఆడి క్యూ 3 యూరప్‌లో 37 లక్షలు కాగా భారత్‌లో దాదాపు 90 లక్షలు అవుతోంది. సుంకం తగ్గితే ఇది సుమారు 52 లక్షల వరకు పడే అవకాశం ఉంది.మొత్తంగా చూస్తే యూరప్ కార్లపై సుంకాలు తగ్గితే ఇప్పటివరకు లగ్జరీ విభాగంలో మాత్రమే కనిపించిన బ్రాండ్లు మధ్యతరగతి వినియోగదారులకు కూడా అందుబాటులోకి వచ్చే అవకాశముంది. మొదటి దశలో 15 లక్షలకుపైగా ధర ఉన్న కార్లకే ఈ ప్రయోజనం ఉండొచ్చని అంచనా. దీని వల్ల వినియోగదారులకు లాభం కలగనుండగా దేశీయ కంపెనీలకు పోటీ పెరిగే అవకాశం ఉంది. కార్ల మార్కెట్‌లో ధరల తగ్గుదలతో కొత్త కొనుగోళ్లకు ఊపు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

## అమెజాన్‌లో మరోసారి భారీ లేఆఫ్స్ 16000 మంది ఉద్యోగాలకు గండం..!




**హైదరాబాద్** ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న ఉద్యోగ కోతల ప్రభావం ఇప్పుడు మరోసారి అమెజాన్ సంస్థపై పడింది. ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించిన సంస్థ, తాజాగా మరింత భారీ స్థాయిలో ఉద్యోగాల కోతకు సిద్ధమవుతోంది. నేటి నుంచే ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశముందని సమాచారం. ఈసారి సుమారు 16000 మంది ఉద్యోగులను తొలగించాలని కంపెనీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.గత ఏడాది చివర్లోనే అమెజాన్ సుమారు 14000 మంది సిబ్బందిని తొలగించింది. ఇప్పుడు మరోసారి 16000 మంది ఉద్యోగాలపై కత్తి పడనుండటంతో ఆరు నెలల వ్యవధిలోనే దాదాపు 30000 మంది ఉద్యోగులు పని కోల్పోయినట్లవుతుంది. అంతకుముందు 2023 సంవత్సరంలోనూ సుమారు 27000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయం తెలిసిందే.ఈ ఉద్యోగాల కోతకు ప్రధాన కారణంగా సాంకేతిక మార్పులు, ఆటోమేషన్ వినియోగం, ఖర్చుల నియంత్రణ చర్యలు ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. పనితీరు ఆధారంగానూ కొంతమంది ఉద్యోగులను తొలగించే అవకాశం ఉందని సంస్థ ఉద్యోగులకు ఇప్పటికే సమాచారం అందించింది. మేనేజర్లు, సీనియర్ స్థాయి అధికారులకు కూడా ఈ విషయంపై ముందస్తు సూచనలు వెళ్లినట్లు తెలుస్తోంది.రిటైల్ విభాగం, గోదాం సిబ్బంది మాత్రమే కాకుండా అధిక జీతాలు పొందుతున్న పరిపాలనా ఉద్యోగులపైనా ఈ ప్రభావం పడనుందని సమాచారం. వరుస లేఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. భవిష్యత్తులో మరిన్ని సంస్థలు కూడా ఇదే దారిలో వెళ్లే అవకాశం ఉందన్న చర్చ కార్పొరేట్ రంగంలో కొనసాగుతోంది.

## విజయ్ సేతుపతి 'గాంధీ టాక్స్' ట్రైలర్ సంచలనం మాటలేని మాయ మళ్లీ తెరపై..!



**హైదరాబాద్** కమల్ హాసన్ నటించిన పుష్పక విమానం చిత్రం ఒకప్పుడు ప్రేక్షకులను మాటలేకుండా మంత్రముగ్ధులను చేసిన సంగతి తెలిసిందే. అదే తరహాలో ఎన్నేళ్ల తర్వాత మరోసారి భావోద్వేగాలను హృదయాలను తాకేలా రూపొందిన మూకీ చిత్రం గాంధీ టాక్స్ ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తోంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ విడుదల కావడంతో ప్రేక్షకుల్లో ఉత్కంఠ పెరిగింది. మాటలు లేకపోయినా కేవలం నటీనటుల హావభావాలు, సంగీతం ద్వారానే కథను చెప్పే ప్రయత్నం ఈ చిత్రంలో కనిపిస్తోంది. జనవరి 30న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామితో పాటు అదితి రావు హైదరి, సిద్ధార్థ్ జాదవ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మాటలు లేని ఈ చిత్రంలో సంగీతమే ప్రధాన బలం కావడంతో ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ స్వరాలు కథకు ప్రాణం పోస్తున్నాయి. దర్శకుడు కిషోర్ పి బేలేకర్ ఈ చిత్రాన్ని ఎంతో సున్నితంగా తెరకెక్కించగా ఉమేష్ కుమార్ బన్సల్, రాజేష్ కేజ్రీవాల్, మీరా చోప్రా, కిషోర్ పాండురంగ్ బేలేకర్ నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ట్రైలర్ చూస్తేనే భావోద్వేగాల తుఫాను ప్రేక్షకుల మనసును కదిలించబోతుందని అర్థమవుతోంది. మాటలేని కథలో భావాల శక్తి ఎంత గొప్పదో మరోసారి నిరూపించేందుకు గాంధీ టాక్స్ సిద్ధమవుతోంది.

## విజయ్ రణబాలి గ్లింప్స్‌కి ఏఐ కాదు నిజమైన శ్రమే రహస్యం దర్శకుడి క్లారిటీ..!




**హైదరాబాద్** విజయ్ దేవరకొండ కథానాయకుడిగా దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న రణబాలి టైటిల్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ వీడియోలో కనిపించిన అద్భుతమైన విజువల్స్ చూసి చాలా మంది ఇది కృత్రిమ మేధస్సు సాయంతో రూపొందించారంటూ ప్రచారం చేశారు. నెటిజన్లతో పాటు కొందరు మీడియా వర్గాలు కూడా ఇదే అనుమానాన్ని వ్యక్తం చేయడంతో ఈ అంశం పెద్ద చర్చగా మారింది. అయితే ఈ వార్తలపై దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ స్పష్టత ఇచ్చారు. రణబాలి గ్లింప్స్‌లో ఎక్కడా కృత్రిమ మేధస్సు ఉపయోగించలేదని, ప్రతి ఫ్రేమ్‌ను సాంకేతిక బృందం సంప్రదాయ పద్ధతుల్లోనే డిజైన్ చేసిందని తెలిపారు. ఈ చిన్న గ్లింప్స్ కోసం కూడా తమ బృందం కొన్ని నెలల పాటు కష్టపడి పనిచేసిందని ఆయన వెల్లడించారు. విజువల్స్ అద్భుతంగా కనిపించడమే కారణంగా ఇలాంటి అపోహలు వచ్చాయని, కానీ ఇది పూర్తిగా మానవ శ్రమతోనే రూపొందిన పని అని స్పష్టం చేశారు. ఈ చిత్రం 1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ పాలన కాలంలో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా రూపొందుతున్న పీరియడ్ డ్రామాగా తెరకెక్కుతోంది. విజయ్ దేవరకొండను ఒక వీరుడిగా చూపించేలా కథను మలిచినట్లు సమాచారం. రష్మిక మందన్న జయమ్మ పాత్రలో నటిస్తుండగా, చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమా 11 సెప్టెంబర్ 2026న ప్రేక్షకుల ముందుకు రానుంది. రణబాలి గ్లింప్స్‌పై వచ్చిన స్పందనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

## బంగ్లాకు మరో షాక్ వందకు పైగా జర్నలిస్టులకు అక్రిడేషన్ నో వివాదం మంటలు!




**ఢిల్లీ** ప్రపంచ కప్ 2026 టోర్నీకి ముందు బంగ్లాదేశ్ విషయంలో వివాదం మరింత ముదురుతోంది. ఇప్పటికే భద్రత కారణాలతో భారత్‌లో మ్యాచ్‌లు ఆడబోమని బంగ్లాదేశ్ స్పష్టం చేయడంతో ఆ జట్టును టోర్నీ నుంచి తొలగించి ప్రత్యామ్నాయంగా స్కాట్లాండ్‌కు అవకాశం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం ఇంకా చల్లారకముందే మరో సంచలన పరిణామం వెలుగులోకి వచ్చింది. ఈ మెగా టోర్నీ కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న వందకు పైగా బంగ్లా జర్నలిస్టుల అక్రిడేషన్ అభ్యర్థనలను పూర్తిగా తిరస్కరించినట్లు సమాచారం. ఈసారి సుమారు 130 నుంచి 150 మంది వరకు బంగ్లాదేశ్ జర్నలిస్టులు అక్రిడేషన్‌కు అప్లై చేసుకోగా ఒక్కరికి కూడా అనుమతి లభించలేదని బంగ్లా క్రికెట్ బోర్డు మీడియా కమిటీ చైర్మన్ అంజద్ హుస్సేన్ వెల్లడించారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జట్టు టోర్నీలో పాల్గొనకపోయినా సాధారణంగా ఇతర దేశాల జర్నలిస్టులకు అనుమతి ఇచ్చే ఆనవాయితీ ఉందని, ఈసారి అందరినీ తిరస్కరించడం వెనుక కారణాలు స్పష్టంగా తెలియడం లేదని అన్నారు. ఇక మరికొందరు ఫోటో జర్నలిస్టులకు తొలుత అనుమతి మెయిల్ వచ్చినప్పటికీ, కొద్ది రోజుల తర్వాత అదే అనుమతిని రద్దు చేసినట్లు తెలుస్తోంది. వీసా సహాయ పత్రాలు కూడా అందిన తర్వాత అకస్మాత్తుగా తిరస్కరణ మెయిల్ రావడంతో వారు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. 1996 నుంచి ప్రపంచ కప్ ఈవెంట్లను కవర్ చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు కూడా ఈసారి అవకాశం కోల్పోయారని సమాచారం. ఈ వ్యవహారంపై బంగ్లా మీడియా వర్గాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. టోర్నీ ప్రారంభానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉండటంతో ఈ నిర్ణయం చుట్టూ వివాదం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్రిడేషన్ తిరస్కరణకు గల అసలు కారణాలపై అధికారికంగా ఎలాంటి వివరణ వెలువడకపోవడంతో బంగ్లా మీడియా వర్గాల్లో ఆగ్రహం పెరుగుతోంది. ఈ అంశంపై సంబంధిత సంస్థ త్వరలో స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## కోహ్లీ రికార్డుకు అందని దూరం టీఇరవై వరల్డ్ కప్‌లో మోస్ట్ వాంటెడ్ ప్లేయర్ ఆయనే..!!




**ముంబై** టీఇరవై క్రికెట్ అంటే ఒక్క ఓవర్‌లోనే మ్యాచ్ తలకిందులు కావచ్చు. ఒక్క ఇన్నింగ్స్‌తో చరిత్ర మారిపోతుంది. ఇలాంటి ఉత్కంఠ క్షణాల్లో అసాధారణ ప్రదర్శనతో జట్టును గెలిపించే ఆటగాడికి దక్కే అత్యున్నత గుర్తింపే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. ఇప్పటి వరకు జరిగిన 9 టీఇరవై ప్రపంచకప్‌ల చరిత్రను తిరగేస్తే ఎన్నో దిగ్గజాలు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కానీ అందరిలోకెల్లా అత్యధిక సార్లు ఈ ఘనత సాధించి రికార్డుల రారాజుగా నిలిచిన ఆటగాడు విరాట్ కోహ్లీ. టీఇరవై ప్రపంచకప్ చరిత్రలో కోహ్లీ ఏకంగా 8 సార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు గెలుచుకున్నాడు. 2012 నుంచి 2024 వరకు జరిగిన 7 ప్రపంచకప్‌లలో 35 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఒడ్డుకు చేర్చడంలో అసాధారణ ప్రతిభ కనబరిచాడు. ముఖ్యంగా కీలక మ్యాచ్‌ల్లో, ఒత్తిడి పరిస్థితుల్లో అతని బ్యాటింగ్ అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఈ గణాంకాలు చూస్తే కోహ్లీ రికార్డుకు దరిదాపుల్లో కూడా ప్రస్తుతం ఎవరూ లేరని స్పష్టంగా తెలుస్తోంది. రెండో స్థానంలో నలుగురు దిగ్గజాలు తలో 5 సార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు సాధించారు. వీరిలో వెస్టిండీస్ విధ్వంసకర బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్, శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్, స్పిన్నర్ ఆడమ్ జంపా ఉన్నారు. జంపా కేవలం 21 మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం కాగా జయవర్ధనే 31 మ్యాచ్‌లు, గేల్ 33 మ్యాచ్‌లు, వాట్సన్ 24 మ్యాచ్‌ల్లో ఈ రికార్డు అందుకున్నారు. మూడో స్థానంలో ఏబీ డివిలియర్స్, తిలకరత్నే దిల్షాన్, షాహిద్ అఫ్రిది, షకీబ్ అల్ హసన్ తలో 4 సార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు. నాలుగో స్థానంలో రవిచంద్రన్ అశ్విన్, జోస్ బట్లర్, సనత్ జయసూర్య, కెవిన్ పీటర్సన్ వంటి ఆటగాళ్లు తలో 3 సార్లు ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ గణాంకాలను పరిశీలిస్తే ప్రపంచకప్ వేదికగా ఒత్తిడిని తట్టుకొని మెరుపు ప్రదర్శన చేసే ఆటగాళ్ల విలువ ఎంత గొప్పదో అర్థమవుతోంది. అయితే ఇప్పటికీ కోహ్లీ స్థాయికి చేరుకున్న ఆటగాడు లేడనే చెప్పాలి. రాబోయే టీఇరవై ప్రపంచకప్‌లో కొత్త తరం ఆటగాళ్లు ఈ రికార్డులకు సవాల్ విసురుతారా లేదో చూడాల్సిందే. అభిమానులంతా మాత్రం మరోసారి కోహ్లీ మ్యాజిక్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com